31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

గురువారం 16 జులై 2026 | పేజీలు : 8

## ఎస్ఐఆర్ విజయవంతానికి ప్రజలు సహకరించాలి

**-జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, జూలై 15:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్ ) కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి దరఖాస్తు ఫారాలను పంపిణీ చేయగా, ఇప్పటివరకు జిల్లాలో సుమారు 60 శాతం ఫారాలు సేకరించడం జరిగిందన్నారు. మిగిలిన ఫారాలను కూడా ఈ నెల 24వ తేదీలోపు సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని ప్రజలను కోరారు. ప్రజలకు ఫారాలు నింపడంలో ఏవైనా సందేహాలు ఉంటే తమ పరిధిలోని బీఎల్ఓలను లేదా ఎన్నికల అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రతి ఓటరికి అవసరమైన సహాయం అందించేందుకు -2లో

# పేద విద్యార్థుల భవిష్యత్తే ప్రజా ప్రభుత్వ ధ్యేయం



**రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 15 :** పేద,దళిత,గిరిజనవిద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమ ని, అర్హులైన ప్రతిఒక్కవిద్యార్థి గురుకుల విద్యకు దూరం కాకుండా అధికారులు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ భారీగా నిధులు వెచ్చిస్తున్న నేపథ్యం లో, ఆ లక్ష్యాలకు అనుగుణం గా అధికారులు మరింత మానవీయ దృక్పథంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.బుధవారం హైదరాబాద్‌లోని డీఎస్సీ భవన్‌లో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యా లయాన్ని మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి తమ పిల్లలకు గురుకులాల్లో ప్రవేశాలు కల్పించాలని వచ్చిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల నుంచి మంత్రి స్వయంగా వినతిపత్రాలు స్వీకరించారు. ఒక్కొక్కరి సమస్యను ఓపికగా వింటూ వారి కుటుంబ పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులు, పిల్లల చదువుపై ఉన్న ఆశయాలను అడిగి తెలుసుకున్నారు. దూర ప్రాంతాలు, -2లో

## ప్రజలకు వెంటనే న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలి







**-విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 15:** ప్రజలకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లాలోని కథలాపూర్ పోలీస్ స్టేషన్ను ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ స్టేషన్లోని వివిధ విభాగాలు, రికార్డులు, రిజిస్టర్లు, క్రైమ్ రికార్డులు, జనరల్ డైరీ, ఆర్మ్ రూమ్, స్టోర్స్, లాకప్ రూమ్లను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న కేసులను రివ్యూ చేసి, విచారణలో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు. స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు, నేరాల స్థితిగతులపై సవివరంగా -2లో

## ఉపాధ్యాయులు నూతన పోకడలను అందిపుచ్చుకోవాలి



**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 15 :** ఉపాధ్యాయులు నూతన పోకడలను అందిపుచ్చుకుని ఆధునిక సమాజానికి అనుగుణంగా తమను తాము నవీకరించుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు.స్థానిక ఓల్డ్ హైస్కూల్‌లో గత మూడు రోజులుగా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయు లకు నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ టీచర్స్ ట్రైనింగ్ కార్యక్రమానికి బుధవారం ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడా రు. ఉపాధ్యాయులు కృత్రిమ మేధను ఉపయోగించేలా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ వారి వృత్తిలో నైపుణ్యాలను మెరుగుపరుచు కోవాలని -2లో

## విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెలించాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూలై 15 :** మండల గ్రామంలోని గతంలో ఉన్న పాత విద్యుత్ బిల్లులను ప్రభుత్వం చెలించాలని గ్రామ సర్పంచులు బుధవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు ఒక్కొక్క గ్రామ పంచాయతీకి చిన్న గ్రామ పంచాయతీ రు 10లక్షల నుంచి పెద్ద గ్రామానికి 50లక్షల వరకు విద్యుత్ బిల్లులు రాగ 15శాతం బిల్లులను కట్టాలని ప్రభుత్వం నిర్ణయించగా సర్పంచులు నిరాకరించినట్లు తెలిపారు. ఇప్పుడు వచ్చే ప్రతి నెల బిల్లు యధావిధిగా కడతామని గతంలో ఉన్న బిల్లును చెల్లించమని కలెక్టర్ సత్యప్రసాద్ కు తెలుపగా సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు,నాయకులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి ఆత్మీయ సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 15 :** రామగుండం–3 ఏరియా లోని ఓసీపీ–2 ఉపరితల గని నందు ప్రాజెక్ట్ ఇంజినీర్ గా విధులు నిర్వహిస్తూ రామగుండం–2 ఏరియా ఇంజినీర్ గా బదిలీ పై వెళ్తున్న యం.వి.ఎన్. ఎ.చంద్రశేఖర్‌ను రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, వివిధ విభాగాల అధిపతులు బుధవారం జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు రాజా రెడ్డి, ఐలయ్య, రవి చరణ్, షబ్బీరుద్దీన్, ఆర్.రాజేశ్వరి, పాపయ్య , ఆసిఫ్ యాసిన్, వంశీధర్, ప్రవీణ్, మేఘన తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు నూతన పోకడలను అందిపుచ్చుకోవాలి

**మొదటి పేజీ తరువాయి....** సూచించారు. తన వైద్య వృత్తిని ఉదాహరణగా చూపుతూ, వైద్య రంగం లో నిరంతరం నైపుణ్యాలను పెంచుకుం టేనే అవకాశం వస్తుందని, అదే విధంగా ఉపాధ్యాయులు కూడా శిక్షణ ద్వారా బోధనా మెలకువలు మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లోని బడుగు బలహీన వర్గాల పిల్లలకు మంచి విద్య అందించి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఓటమికి నిరాశ చెందకుండా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపాలని, తాను 10వ తరగతిలో ఫెయిల్ అయినా తర్వాత డాక్టర్‌గా ఎదిగానని గుర్తు చేశారు. గత ఎస్ఎస్సి ఫలితాల్లో జిల్లా నాలుగో స్థానం రావడం, ప్రైవేటు పాఠశాలల నుంచి ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం పట్ల ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి పాఠశాలలోనే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, మండల విద్యాధికారి చంద్రకళ, అకాడమిక్ మానిటరింగ్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనంద్ రావు, రిసోర్స్ పర్సన్స్ పరమేశ్వర్, జగదీశ్వర్, రాజకుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల భవిష్యత్తే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి....** మారుమూల గ్రామాల నుంచి వచ్చిన పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలకు సమీప జిల్లా ల్లో సీట్లు కేటాయించాలని, ఇతర జిల్లాల్లో చదివించడం వల్ల రవాణా,ఆర్థిక ఇబ్బందు లు ఎదురవుతున్నాయని మంత్రికి వివరించారు. వారి సమస్యలను విన్న మంత్రి స్పందిస్తూ, పేద కుటుంబాల కు చెందిన అర్హులైన విద్యార్థు లకు సాధ్యమైనంత మేరకు అనుకూలమైన జిల్లాల్లో సీట్లు కేటాయించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులవిద్యాలయాలసంస్థ జాయింట్సెక్రటరీఅడ్మినిస్ట్రేషన్ సక్రు నాయక్కు మంత్రి పలు సూచనలు చేశారు. సీట్ల కేటాయింపు ప్రక్రియలో పారదర్శకత, మానవీయ దృక్పథం,విద్యార్థులసంక్షేమం ప్రధానప్రమాణాలుగాఉండాల ని, ప్రతి అర్జీని నిబంధనల పరిధిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి విద్యార్థికి న్యాయం చేయాలని ఆదేశిం చారు. అలాగే మారుమూల గ్రామాలు, దూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చే తల్లిదండ్రులు, సంరక్షకులు, బంధువులతో అధికారులు, సిబ్బంది అత్యంత మర్యాద పూర్వకంగా వ్యవహరించాల ని మంత్రి సూచించారు. వారికి స్పష్టమైన సమాచారం అవసరమైన మార్గదర్శకత్వం ఇవ్వాలని,ఎట్టిపరిస్థితు ల్లోనూ ఇబ్బందులకు గురి చేయరాదని ఆదేశించారు. మంత్రి అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత, గిరిజన విద్యార్థుల విద్యా అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ భారీ స్థాయి లో నిధులు కేటాయించి గురుకుల విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్న సమయం లో, క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం,అలసత్వానికిఎలాంటి అవకాశం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ లక్ష్యాలను ప్రతి అధికారి తన బాధ్యతగా భావించి పనిచేయాలని, ప్రజల పట్ల సానుభూతితో వ్యవహరించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉందన్నారు. గురుకుల విద్యార్థులకు నాణ్యమైనవిద్య,పోషకాహారం ఆధునిక మౌలిక వసతు లు,పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఆ లక్ష్యాల సాధనలోఅధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. గురుకులాల్లో ప్రవేశాల కోసం వచ్చిన తల్లిదండ్రులు తమ సమస్యలను స్వయంగా విని వెంటనే స్పందించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థి చదువు ఆగకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత. దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ప్రతి విద్యార్థి ఉన్నత విద్యనుఅభ్యసించేలా అవసరమైన ప్రతిసహాయాన్ని ప్రజా ప్రభుత్వం అందిస్తుంది. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగు ణంగా అధికారులు కూడా అదే నిబద్ధతతో పనిచేయాల ని స్పష్టం చేశారు.

## ఎస్ఐఆర్ విజయవంతానికి ప్రజలు సహకరించాలి

**మొదటి పేజీ తరువాయి....** ఎన్నికల సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఫారాల సేకరణ, డిజిటైజేషన్ ప్రక్రియ ఆశించిన స్థాయిలో లేకపోవడంతో బీఎల్ఓలతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి, ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. కొంతమంది ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో నివసించడం లేదని, వేరే ప్రాంతాలకు మారారని లేదా ఇతర ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్నారని బీఎల్ఓల ద్వారా సమాచారం అందుతోందన్నారు. అలాంటి వారు తప్పనిసరిగా సంబంధిత ఫారాన్ని పూర్తి చేసి తమ ప్రస్తుత వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. వేరే ప్రాంతంలో ఓటు ఉన్నట్లయితే ఆ వివరాలను ఫారంలో పేర్కొనడం ద్వారా అవసరమైన మార్పులు చేసి సరైన నియోజకవర్గంలో ఓటు కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒకవేళ ఫారాలు సమర్పించకుండా ఎలాంటి స్పందన ఇవ్వకపోతే, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలన అనంతరం ఓటరు జాబితా నుంచి పేరు తొలగించబడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి అర్హ ఓటరు జూలై 24వ తేదీలోపు ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఓకు అందజేసి, తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో ఇంటింటికి నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, మెట్ పల్లి, కోరుట్ల తహసీల్దార్లు నీత, చైతన్య, బి.ఎల్.వో లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెవాసుల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి,) జూలై-15:** జిల్లాలో గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాల సర్వేను వేగవంతంగా పూర్తి చేసి, అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, గుడిసెవాసుల సర్వేపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి జిల్లాలో గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు సంబంధించిన సర్వే ప్రక్రియను గెజిటెడ్ అధికారుల ద్వారా వేగవంతంగా పూర్తి చేయాలని, రేపటిలోపు గుడిసెవాసుల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా టార్పాలిన్ కవర్ల కింద నివసిస్తున్న అత్యంత నిరుపేద కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హులైన ఒక్క కుటుంబం కూడా సర్వేలో మిగలకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షిస్తూ తొలి విడతలో బేస్‌మెంట్ దశలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. గోడల నిర్మాణం పూర్తయిన ఇళ్లను ఆగస్టు 15వ తేదీలోగా, పైకప్పు (స్లాబ్) పూర్తయిన ఇళ్లను ఈ నెలాఖరులోగా పూర్తిస్థాయిలో నిర్మించి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. ఎల్–1 జాబితాలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు వెంటనే పరిపాలన అనుమతి ఉత్తర్వులు జారీ చేయాలని సూచించారు. ఇళ్ల వివరాలను సర్వే చేసి ఆన్‌లైన్ వ్యవస్థలో నమోదు చేయాలన్నారు.

# ప్రజలకు వెంటనే న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి....** అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంతో పోల్చుకుంటే నేరాల రేటు తగ్గుముఖం పట్టిందన్నారు. ప్రజలు పోలీసులపై విశ్వాసం ఉంచి అసాంఘిక కార్యకలాపాలు గమనించిన వెంటనే సమాచారం అందించాలని సూచించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల వ్యసన నిర్మూలన, యువతలో చట్టం పట్ల గౌరవం పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. కేసుల విచారణలో స్పీడ్ ఇన్వెస్టిగేషన్, సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని సూచించారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటాను తనిఖీ చేశారు. రిసెప్షనిస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసిన రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు, ఫైల్స్ క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. తనిఖీ అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పచ్చదనం, పరిశుభ్రతపై ప్రతి పోలీస్ సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ, డిసిఆర్బి ఎస్.ఐ ప్రదీప్, కథలాపూర్ ఎస్సై రవి కిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 15 :** జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను మరింత మెరుగుపర్చేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సబ్జెక్టుల వారీ వృత్యంతర శిక్షణా కార్యక్రమాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు.జిల్లా కేంద్రంలోని జ్ఞాన హైస్కూల్లో ఆంగ్లం సబ్జెక్టుకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన కలెక్టర్,శిక్షణ నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ (ఆర్పీ)బోధనను తరగతి గదిలో కూర్చొని ప్రత్యక్షంగా వీక్షించి,ముఖ్యంగా కృత్రిమ మేధ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్-ఏఐ)ను తరగతి గదిలో విద్యార్థుల అభ్యాసానికి ఎలా సమర్థవంతంగా వినియోగించుకోవచ్చనే అంశంపై అందించిన శిక్షణను ఆసక్తిగా పరిశీలించారు. ఆంగ్ల భాష బోధనలో స్పోకెన్ ఇంగ్లీష్,విద్యార్థి-కేంద్రిత బోధన పద్ధతులు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, కృత్రిమ మేధ ఆధారిత బోధనా విధానాలపై ఉపాధ్యాయులకు సమగ్రశిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆలోచనా సామర్థ్యాలను పెంపొందించడంలో ఆధునిక బోధనా విధానాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి శిక్షణ అవకాశాలను ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### జూలై 31లోగా జవహర్ నవోదయ విద్యాలయ

# ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 15 :** జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో 2027-28 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్టుకు జిల్లాలోని అర్హులైన ఐదో తరగతి విద్యార్థులు జూలై 31, 2026లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ బుధవారం తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఎయిడెడ్, గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుల సమర్పణకు జూలై 31, 2026 చివరి తేదీ కాగా, ప్రవేశ పరీక్ష 2026 నవంబర్ 28న నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి అర్హులైన విద్యార్థికి ఈ ప్రవేశ పరీక్షపై పూర్తి అవగాహన కల్పించి, అత్యధిక సంఖ్యలో దరఖాస్తులు నమోదయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు మండల విద్యాధికారులు, ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఎయిడెడ్, గుర్తింపు పొందిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవసరమైన సూచనలు జారీ చేసి, అర్హులైన ప్రతి ఐదో తరగతి విద్యార్థికి సమాచారం అందించడంతో పాటు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియలో తల్లిదండ్రులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. మండలాల వారీగా నమోదవుతున్న దరఖాస్తులను నిరంతరం పర్యవేక్షిస్తూ గరిష్ఠ నమోదు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ శాఖ అధికారులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీల ద్వారా ప్రతి గ్రామంలో నోటిఫికేషన్‌పై విస్తృత ప్రచారం నిర్వహించి, గ్రామీణ ప్రాంతాల అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకునేందుకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో నాణ్యమైన, ఉచిత వసతి విద్యను అందించే ఈ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జూలై 31లోగా తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ కోరారు.

## తల్లిదండ్రులను వేధిస్తున్న కొడుకులు, కోడళ్లు



**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 15 :** జగిత్యాల జిల్లా లోని ఎండపెల్లి మండలం ఎండపెల్లి గ్రామానికి చెందిన బొజ్జ భూమయ్య( 84),బొజ్జ రాజమ్మ (78)అనే వృద్ధ తల్లి దండ్రులను అనారోగ్యాలతో బాధలు పడుతున్నప్పటికీ పోషించక వేధింపులకు గురిచేస్తున్న కనికరం లేని కొడుకులపై తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది హరి అశోక్ కుమార్ సాయంతో జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి కోట వసంతకు ఫిర్యాదు చేయగా కొడుకులపై వృద్ధ తల్లి దండ్రుల సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం ఆ వృద్ధ తల్లి దండ్రులు సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో విలేకరులకు తమ గోడును ఏడుస్తూ వినిపించారు. మా చిన్న కొడుకు మహేష్, కోడలు మమతలు తాము కట్టుకున్న ఇంట్లోనే నివసిస్తూ తమను పోషించక, ఇంట్లోంచి మమ్మల్ని వెళ్లి పోవాలని కొడుతూ వేధింపులకు గురిచేస్తున్నారని, వారిని తమ ఇంటిలో నుంచి వెళ్లగొట్టి, తమను ఉంచి పోషణ వైద్య ఖర్చుల కింద ప్రతి నెలా రూ. 10వేలు కొడుకుల నుంచి ఇప్పించాలని ఆర్డీవో ను కోరామన్నారు. బుధవారం తమకు భోజనం, వసతి సౌకర్యాలు కల్పించి సాయం చేసిన సీనియర్ సిటిజెన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన సాయంతో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. వారి వెంట వృద్ధుల సంరక్షణ కాన్సిలియేషన్ అధికారులు పి. హన్మంత్ రెడ్డి, వి. ప్రకాష్ రావులు ఉన్నారు.

### తెలంగాణ రక్షణ సేన జగిత్యాల

## నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా పవన్‌రావు

**-ప్రకటించిన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత**



**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 15 :** తెలంగాణ రక్షణ సేన జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జ్‌గా పునుగోటి పవన్ రావును నియమిస్తూ ఈ మేరకు పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత బుధవారం ప్రకటన విడుదల చేశారు. జగిత్యాల మండలం మోరపల్లి గ్రామానికి చెందిన పవన్ రావు ఉన్నత విద్యావంతుడు, వ్యాపార రంగంలో స్థిరపడిన పవన్ రెండు దశాబ్దాలుగా కల్వకుంట్ల కవితతో కలిసి తెలంగాణ జాగృతి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆవిర్భావంలో కవిత వెన్నంటి నిలిచారు. తన సేవలను గుర్తించి జగిత్యాల నియోజకవర్గ ఇన్ చార్జీగా నియమించిన పార్టీ చీఫ్ కవితకు పవన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ పాంచజన్య సిద్ధాంతాన్ని ప్రతి ఇంటికి చేరవేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## జగిత్యాల హౌసింగ్ బోర్డులో 60 ఫీట్ల రోడ్డు ఆక్రమణ

**-మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**చురకలు విలేకరి,జగిత్యాల,జూలై 15 :** జగిత్యాల మున్సిపాలిటీ 12వ వార్డ్ హౌసింగ్ బోర్డు కాలనీలో హౌసింగ్ బోర్డు వారు నిర్మించిన 60ఫీట్ల రోడ్డు ఆక్రమణకు గురవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పొన్నాల గార్డెన్ నుండి పోచమ్మ దేవాలయం వరకు వెళ్లే ఈ రోడ్డును కొంతమంది ఆక్రమించి 30-40 ఫీట్లకు కుదించి నిర్మాణాలు చేపడుతున్నారు.భార్గవ శర్మ ఇంటి నిర్మాణం నుండే ఈ ఎంక్రోచ్‌మెంట్ మొదలైందని స్థానిక సీనియర్ సిటిజెన్ పంతం లక్ష్మీనారాయణ ఆరోపించారు.సెట్ బ్యాక్ నిబంధనలు పాటించకుండానే అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్,సిబ్బంది స్థలాన్ని సందర్శించి పరిశీలించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.భవిష్యత్ తరాల కోసం వేసిన విశాలరోడ్లను కాపాడకపోతే జగిత్యాల అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందన్నారు .వెంటనే అధికారులు స్పందించి మోకాపైకి వచ్చి ఆక్రమిత ప్రాంతాన్ని తొలగించి, రోడ్డును యథావిధిగా కాపాడాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా గంగమ్మ తల్లి బోనాల జాతర



**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 15 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎలుక బావివాడలో బుధవారం గంగపుత్రుల ఆధ్వర్యంలో బోనాల పండుగ కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు ఇంటికో బోనం నెత్తినెత్తుకొని ఊరేగింపు నిర్వహించారు. యువతులు, యువకులు డిజే చప్పులతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి వేడుకల్లో పాల్గొని గంగపుత్ర సంఘ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహిళలు గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్, నాయకులు రాజన్న ,నరేష్, రజనీకాంత్ ,వెంకటి,శంకర్ ,దేవేందర్, కిరణ్ తదితరులున్నారు.

## జగిత్యాల ఆర్టీసీ డిపోను సందర్శించిన కరీంనగర్ జోన్ ఈడీ



**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 15 :** టీజీఎస్ ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. సోలమన్ బుధవారం జగిత్యాల ఆర్టీసీ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా డిపోలోని వివిధ విభాగాల పనితీరును సమీక్షించి, డిపో ఆర్థిక పరిస్థితులను మరింత మెరుగుపరచడంతో పాటు ప్రయాణికులకు అందించే సౌకర్యాలను విస్తరించేందుకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం డిపో సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ఆర్టీసీ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాలు, ఆశయాల సాధనకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని సూచించారు. అలాగే సంస్థ అభివృద్ధికి దోహదపడే పంచ సూత్రాలను సమర్థవంతంగా అమలు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యదర్శి యుగంధర్ రెడ్డి, కరీంనగర్ రీజియన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) భూపతి రెడ్డి, జగిత్యాల డిపో మేనేజర్ రమేష్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయ సిబ్బంది, జగిత్యాల డిపో అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సతమతమవుతున్న అంగన్వాడీలు

**- అంగన్వాడీలపై పెరుగుతున్న పనిభారం...?**
**- ఓవైపు ఎస్ ఐ ఆర్ ,మరోవైపు అంగన్వాడీ కేంద్రం నిర్వహణ**
**- ఒత్తిడి తో అనరోగ్యం పాలు అవుతున్నమంటు అవేదన**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (15) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సార్ సర్వే అంగన్వాడీ కార్యకర్తలపై తీవ్ర అదనపు పనిభారాన్ని మోపుతోంది. తమకు కేటాయించిన రోజువారీ విధులతో పాటు, అదనంగా బూత్ లెవెల్ ఆఫీసర్స్ బాధ్యతలను కూడా నిర్వహించాల్సి రావడంతో కార్యకర్తలు తీవ్ర అవేదన కు లోనవుతున్నారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు సుదీర్ఘ సమయం క్షేత్రస్థాయిలో పనిచేయాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అదనపు వేతనం లేకపోవడంపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, తిమ్మపుర్ తండ,బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి,కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ, అమ్మకపెట్, ఎర్రాపుర్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో 38 అంగన్వాడీ కేంద్రలు ఉన్నాయి.ఇబ్రహింపట్నం మండలం లో 31006 ఓటర్లు ఉన్నారు. మండలం లో 37 పోలింగ్ బుతులు,37 మంది బిఎల్ ఓ లు మండలం లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ లో బిఎల్ ఓ లు విధులు నిర్వహిస్తున్నరు.

**అంగన్వాడీ లకు బిఎల్ ఓ బాధ్యతలు...**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్వే బాధ్యతలను బిఎల్ ఓ లకు అప్పగించింది.దింతో భారతీఎన్నికల సంఘ అదేశానుసారంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘ అదేశించిన ఎస్ ఐ ఆర్ విది విధానలతో మండలాల వారిగా బిఎల్ ఓలకు శిక్షణ ఇచ్చి పటణలలో, పల్లెలలో బిఎల్ ఓ లకు ఓటరుల ఎన్యుమరేటర్ పాం లు నింపి అన్ లైన్ చేసె బాధ్యతలను అప్పగించారు.

**అదనపు వేతనాలు, అలవెన్సులు లేవు...**

అంగన్వాడీ టిచర్ లకు బిఎల్ ఓ లుగా బాధ్యత లను అప్పగించి పనిభారం పెచ్చారని అందుకు తగిన విధంగా అదనపు వేతనాలు, అలవెన్సులు ప్రకటించకపోవడం పై అంగన్వాడీ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణను చూసుకుంటూనే, మరోవైపు బీఎల్ఎలుగా సుదీర్ఘ గంటల పాటు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించడం భారంగా మారిందని, అంగన్వాడీ కార్యకర్తలు వాపోతున్నారు. 12 గంటల పాటు క్షేత్రస్థాయిలో తిరిగి సర్వే చేయడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని,అదనపు పనికి తగిన ప్రతిఫలం కూడా దక్కడం లేదని ఆవేదనను వ్యక్తం చేందుతున్నారు.

**పెరుగుతున్న పని ఒత్తిడి...**

ఓవైపు అంగన్వాడీ టిచర్ గా మరోవైపు బిఎల్ ఓ లు గా భాధ్యతలను నిర్వహిస్తున్న అంగన్వాడీ లు అటు అధికారుల, ఇటు రాజకీయ ఒత్తిళ్ల లతో సర్వేను గడువులోగా పూర్తి చేయాలంటు పై అధికారుల నుంచి వస్తున్న టార్గెట్ల ఒత్తిడి ఒకవైపైతే, స్థానిక రాజకీయ నాయకుల జోక్యం మరోవైపు అంగన్వాడీలను సతమతం చేస్తోంది. కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ వంటి రోజువారీ పనులను బ్యాలెన్స్ చేసుకుంటూ ఈ సర్వేలో పాల్గొనడం కత్తిమీద సాములా మారింది.

**సృహతప్పి పడిపోయిన బిఎల్ ఓ ....**

మండలం లోని యామపుర్ గ్రామంలో జంబుక లక్ష్మీ నర్సు బిఎల్ ఓ గా విధులు నిర్వహిస్తు గత ఐదు రోజుల క్రితం సృహతప్పి పడిపోయింది. సమిపంలో ఉన్న గ్రామస్తులు వెంటనే లక్ష్మి నర్సును అసుపత్రి కీ తరలించారు.ప్రస్తుతం హైదరాబాద్ లో చిక్కిత్స పోందుతున్నట్లు సమాచారం. పని భారం తో లో బిపి అయినట్లు కుంటుబ సభ్యులు తెలిపారు.

**అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి**

**తుమ్మనపెళ్ళి రోధని - అంగన్వాడీ అసోసియేషన్ అధ్యక్షురాలు (ఇబ్రహింపట్నం)**

ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన సర్ సర్వే విజయవంతం కావాలంటే,క్షేత్రస్థాయిలో వనిచేసే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి, పనిభారాన్ని తగ్గించడం లేదు, చేస్తున్న అదనపు విధులకు తగిన వేతనాన్ని అందించడం లేదు.ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలి.



## సిసి రోడ్ల పనులు ప్రారంభం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని అమ్మకపెట్ గ్రామంలో బుధవారం సీసి రోడ్ల నిర్మాణం పనులు సర్పంచ్ కాశీరెడ్డి బస్కర్ రెడ్డి ప్రారంభం చేశారు. మహత్మగాంధి జాతియ గ్రామిణ ఉపాధి హామీ నీధులు రుపాయలు 13 లక్షలతో 6,7 వార్డులలో సీమెంట్ రోడ్లు ఎర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.కోరుట్ల నియెజికవర్గ ఇంచార్జి,వెల్మకార్పోరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు కృషీ తో నిథులు మంజూరు అయినట్లు మంజురుకు సహకారాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎఇ దివ్య,వార్డుల సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూలై 15 :** మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, కోఆపరేటివ్ రాష్ట్ర చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. బుధవారం మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో రూ.5లక్షలతో నిర్మించే సీసీరోడ్డు, గుండంపల్లి గ్రామంలో రూ.10లక్షలతో సీసీరోడ్డు, అంగన్వాడీ భవనం, వెంకటరావుపేట గ్రామంలో రూ.35 లక్షలతో సీసీరోడ్లు పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అదే విధంగా గోర్రెపల్లి గ్రామంలో రూ.5లక్షల రైతు భరోసా చెక్కును అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్ల సోమయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలాల జలపతిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీల్లో గోవిందారం విద్యార్థి ప్రతిభ

**-విద్యార్థిని అభినందించిన జిల్లా విద్యాధికారి రాము**



**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 15 :** భీమారం మండలం గోవిందారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని చెల్ల నాగమణి ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో మే 26 నుంచి 31 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చిన సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము ఆమెను అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థినితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను కూడా అభినందించిన జిల్లా విద్యాధికారి, విద్యార్థుల క్రీడా ప్రతిభను మరింత ప్రోత్సహిస్తూ వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యూ టి ఎస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా బేస్‌బాల్ సంఘం అధ్యక్షుడు యాళ్ల అమర్నాథ్ రెడ్డి, జిల్లా బేస్‌బాల్ ప్రధాన కార్యదర్శి కొప్పుల గంగాధర్, గోవిందారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశ్ఫాక్ హుస్సేన్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్

# వెంటనే పూర్తి చేయాలి : కలెక్టర్



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 15 :** ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యుమరేషన్ ఫాంల డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం భైంసా పట్టణంలో ఎస్ఐ ఆర్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. పంపిణీ చేసిన ఎస్ఐఆర్ ఫాంలు, పూర్తి చేసిన ఆన్ లైన్ ప్రక్రియ, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియను మొత్తం పూర్తి పారదర్శకంగా పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం నిర్మల్ పట్టణంలోని 24 వ వార్డులో ఎస్ఐఆర్ తీరును పరిశీలించారు.ఆన్ లైన్ ప్రక్రియకు సంబంధించిన పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. బిఎల్ఓ యాప్ ను పరిశీలించారు.స్థానిక ఓటర్లతో మాట్లాడుతూ,ఎస్ఐఆర్ ఫారములు పూరించి,వెంటనే ఫారములు బిఎల్ఓలకు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్‌కుమార్, తహసిల్దార్లు శశిభూషణ్,రాజు, ఎంపీడీవో నీరజ్,స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## స్మైల్ డిజి స్కూల్లో

# ఘనంగా 'వనమహోత్సవ ర్యాలీ'



**చురకలు ప్రతినిధి,హనుమకొండ జూలై 15 :** స్థానిక పద్మాక్షి కాలనీలోని స్మైల్ డిజి హైస్కూల్లో బుధవారం విద్యార్థులు వనమహోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస వర్మ మాట్లాడుతూ.. మానవ మనుగడకు చెట్లే ప్రాణాధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు.?తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో, డీఈఓ ఆదేశాల మేరకు 'ఏక్ పెడ్ మా కే నామ్' (అమ్మ పేరుతో ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా ఈ ర్యాలీ చేపట్టినట్లు ఆయన తెలిపారు. జాతీయ పర్యావరణ పోటీల్లో భాగంగా ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించాలని కోరారు. అలాగే పాఠశాలల్లో మొక్కలు నాటడం, సీడ్ బాల్స్ తయారీ వంటి అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థులను భాగస్వాములను చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ త్రివేణి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి.. భవిష్యత్తును కాపాడండి

**-వన మహోత్సవంలో పిలుపునిచ్చిన ఎస్పీ**



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 15 :** ఈరోజు నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని భైంసా రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ.జానకి షర్మిల పాల్గొని, పోలీసు అధికారులు,సిబ్బంది, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భం గా విద్యార్థినులు ఎస్పీని ఆప్యాయంగా పలకరించగా,ఆమె విద్యార్థినులతో ముచ్చటిస్తూ క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.అనంతరం విద్యార్థినులకు చాక్లెట్లు, అరటిపండ్లు పంపిణీ చేసి వారిని అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు కీలకమని,నేటి అవసరాలకోసమే కాకుండా భావితరాల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం కూడా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి,దానిని చెట్టుగా ఎదిగే వరకు బాధ్యతగా సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ.జానకి షర్మిలతో పాటు,భైంసా ఏఎస్పీ సాయి కిరణ్,ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్,రవీంద్ర నాయక్,సాయి కుమార్,దీపక్,ఎస్ఐలు అశోక్,సుప్రియ, జుబేర్,నవనీత్,పోలీసు సిబ్బంది,KGBV ఉపాధ్యాయులు, 120 విద్యార్థినులు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

**- హక్కుల సాధనకు టీయూడబ్ల్యూజే నిరంతర పోరాటం**

**-వేములవాడలో టీయూడబ్ల్యూజే హెచ్-143 సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం**



**చురకలు ప్రతినిధి, వేములవాడ జూలై,15 :** వేములవాడ, జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) ప్రధాన ధ్యేయమని రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా అన్నారు. వేములవాడ ప్రెస్ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన టీయూడబ్ల్యూజే హెచ్-143 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగింది.ఈ సందర్భం గా లాయక్ పాషా మాట్లాడుతూ, జర్నలిస్టుల వృత్తి గౌరవాన్ని కాపాడటం తో పాటు వారి సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే నిరంతరం పోరాడుతున్న సంఘమని పేర్కొన్నారు. సంఘం బలోపేతానికి ప్రతి జర్నలిస్టు సభ్యత్వం తీసుకుని సంఘటిత శక్తిని పెంచాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ నాయకత్వం లో టీయూడబ్ల్యూజే జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయించిందని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణలో ఈసంఘం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు.రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తం గా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడి టేషన్ కార్డులు,ఇళ్ల స్థలాలు,సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం వద్ద బలంగా వాదించి సాధించేదిశగా సంఘం కృషి చేస్తుందని లాయక్ పాషా భరోసా వ్యక్తం చేశారు.జర్నలిస్టుల సమస్యలపై ఐక్యంగా పోరాడితేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన అన్నారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ,వృత్తి పరమైన సవాళ్లు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో సంఘటిత శక్తి అవసరం మరింత పెరిగిందన్నారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంద్వారా జర్నలిస్టుల్లో ఐక్యత పెంపొందడంతో పాటు వారి హక్కుల సాధనకు మరింత బలం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గం సభ్యులు పాల్గొని సభ్యత్వ నమోదు చేయించుకున్నారు.ఈ కార్యక్రమం జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనకు సంఘం మరింత చురుకుగా పనిచేయనున్నదనే సంకేతాలను ఇచ్చిందని పాల్గొన్నవారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గం, సభ్యులు పాల్గొన్నారు.

# ఏదేచ్ఛగా అధిక ధరలకు యూరియా విక్రయాలు

**-విచారణ జరిపి ఆ వ్యాపారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 15 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ పి శారద ఫర్టిలైజర్ షాప్‌లో ఆ షాపు యజమాని ఫోకల విజయ్ కుమార్ మంగళవారం బుధవారం ఆన్లైన్ బుక్ చేసుకున్నప్పటికి అధిక ధరలకు యూరియా సంచులను విక్రయించారని అతనిపై విచారణ జరిపి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.వ్యాపారి విజయ్ కుమార్ ఆన్లైన్లో యూరియా సంచులను బుకింగ్ చేసుకున్నప్పటికీ రైతులకు 267 రూపాయలకు 45కిలోల యూరియా సంచులను విక్రయించ వలసి ఉండగా 300 రూపాయలకు ఒక సంచి చొప్పున అధిక ధరలకు విక్రయించాడని వెంకటాపురం గ్రామానికి చెందిన రైతులు మేడిశెట్టి రాజశేఖర్ 10 యూరియా సంచులు సొల్లేటి సత్తయ్య రెండు యూరియా సంచులు సొల్లేటి మహేష్6 యూరియా సంచులను గెంటే కిషన్ మీనయ్యలు 7యూరియా సంచులను కొనుగోలు చేశామని వారు చెప్పారు.అధిక ధరలకు యూరియా సంచులను విక్రయించిన వ్యాపారిపై విచారణ జరిపి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని జిల్లా మండల వ్యవసాయ అధికారులకు రైతులు విజ్ఞప్తి చేశారు.కొనుగోలు చేసిన రైతులు ఫిర్యాదు చేస్తే వ్యాపారిపై చర్యలు తీసుకుంటాం.జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం వివరణ వెంకటాపూర్ గ్రామానికి చెందిన వ్యాపారి ఫోకల విజయ్ కుమార్ యూరియా సంచికి 300 రూపాయలకు అధిక ధరలకు విక్రయిస్తున్నాడని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అబ్జల్ బేగం ను వివరణ కోరగా యూరియా సంచు లను అధిక ధరలకు విక్రయించాడని కొనుగోలు చేసిన రైతులు ఫిర్యాదు చేస్తే ఆ వ్యాపారిపై చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు “కటకం”



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 15 :** గంభీరావుపేట మండల కేంద్రంలో పలు బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం బుధవారం పరామర్శించారు.ఈ సందర్భంగా స్థానికులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు శ్రీమల్యాల రాజ్‌వీర్ ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.అనంతరం ఇటీవల జరిగిన కారు ప్రమాదంలో మృతి చెందిన బంగ్లా సుదర్శన్‌గౌడు కొడుకు రమేష్ కొడుకు బంగ్లా అన్వేష్‌గౌడ్ కోట లింగం కొడుకు అనిల్ కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్, పార్టీ సోషల్ మీడియా శనిగరపు శంకర్,బంగ్లా రాజు గౌడ్,టేకుమల్ల ప్రవీణ్, లక్ష్మీనారాయణ గౌడ్,దోశల చంద్రం,దేశెట్టి రాజశేఖర్ అక్కపెల్లి బాలయ్య,లక్కం నాంపల్లి శనిగరపు నరేష్, కుడెల్లి ప్రవీణ్ ఎర్ర నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డు జిల్లాకు గర్వకారణం : ఏలేటి



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 15 :** హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జే.ఆర్. ఇంటర్నేషనల్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన నిర్మల్ జిల్లాకు చెందిన 16 మంది విద్యార్థులకు బీజేపీ శాసనసభాపక్ష నేత, ఎమ్మెల్యే ఏలేటి.మహేశ్వర్ రెడ్డి అభినందించారు. ఏప్రిల్ 26న హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జే.ఆర్. ఇంటర్నేషనల్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అటెంప్ట్‌లో సుమారు 1,800 మంది విద్యార్థులు ఒకేసారి 30 నిమిషాల పాటు కరాటేకు సంబంధించిన విన్యాసాలను ప్రదర్శించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిర్మల్ జిల్లాకు చెందిన 16 మంది విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అటెంప్ట్ సర్టిఫికెట్లు, మెడల్స్ అందుకోవడం జిల్లాకు గర్వకారణమని ఎమ్మెల్యే ఏలేటి.మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, కోచ్‌లను మరియు జే.ఆర్. ఇంటర్నేషనల్ కరాటే అకాడమీ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి నిర్మల్ జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యగారి చెరువు మట్టి అక్రమ తరలింపు


**-రెడ్డిగారి వెంచర్‌కు పోస్తున్నారని ఆరోపణ -సీజ్ చేసి రైతుల పొలాలకు ఇవ్వాలని డిమాండ్**



**చురకలు ప్రతినిధి,మంథని, జూలై 15 :** రాజుల సొమ్ము రాళ్ల పాలైన చందంగా మంథని పట్టణంలోని అయ్యగారి చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం,డివైఎఫ్ఐ నేతలు ఆరోపించారు . సుందరీకరణ పనుల పేరుతో తీసిన మట్టిని కొందరు మాఫీయాదారులు జేసిబిలతో తవ్వి,ట్రాక్టర్లలో రెడ్డిగారి అక్రమ వెంచర్‌లకు,ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని వారు మండిపడ్డారు. ఈ మేరకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్‌లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కావాలనే పట్టించుకోవడం లేదని విమర్శించారు. చెరువు సుందరీకరణ పనుల అనంతరం మిగిలిన మట్టిని ప్రధాన రహదారి గుండా వందలాది ట్రాక్టర్లతో అక్రమంగా తరలిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఈ వ్యవహారంలో కాంట్రాక్టర్ లక్షలాది రూపాయలు జేబులు నింపుకుంటున్నారని తెలిపారు. సామాన్య రైతులు వ్యవసాయ అవసరాల కోసం మట్టి కావాలని రెవెన్యూ అధికారులకు పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా పట్టించుకోవడం లేదని, అదే సమయంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వెంచర్‌లకు మాత్రం అనుమతి స్తున్నారని వారు అన్నారు."తట్టెడు మట్టి తీయనివ్వని అధికారులు,వందల ట్రాక్టర్లతో జరుగుతున్న అక్రమ తరలింపును మాత్రం ఎందుకు ఆపడం లేదు?" అని ప్రశ్నించారు. నిబంధనలు ఉల్లంఘించి వ్యవసాయ భూమి పేరిట అక్రమ వెంచర్‌లో డంప్ చేసిన మట్టి కుప్పలను వెంటనే అధికారులు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. సీజ్ చేసిన మట్టిని వేలం వేయకుండా, పేద రైతుల వ్యవసాయ పొలాలకు ఉచితంగా అందించాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని బూడిద గణేష్, గొర్రెంకల సురేష్ హెచ్చరించారు.

# రెవిన్యూ పోలీస్‌లమని ఫోన్ చేసిన వ్యక్తి పై చట్టరీత్యా చర్య తీసుకోవాలి

**-ఎస్పైకి ఫిర్యాదు చేసిన రైతు కోలకాని శంకరయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 15 :** ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 414 ఏ/ ఏ లో నా సొంత వ్యవసాయ భూమిలో బోరు వేసే ప్రయత్నంలో రెవిన్యూ పోలీసుల మని పోన్ చేసి బోరుబావి తవ్వకుండా బెదిరించిన వ్యక్తిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రైతు కోలకాని శంకర్ బుధవారం ఎల్లారెడ్డిపేట ఎస్పై రాహుల్ రెడ్డికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు, జబర్ దస్తీగా గొల్లపల్లి గ్రామానికి చెందిన పిట్ల సుదర్శన్ ఆటోమొబైల్ నరసయ్యలు సుమారు 14ఎకరాల ప్రభుత్వ లాహాణీ పట్టా భూమిని అక్రమంగా కబ్జా చేశాడని రెవిన్యూ అధికారులతో ప్రజాప్రతినిధులతో కుమ్ముక్కై అమ్ముకొని కోట్లకు పడిగెత్తాలని చూస్తున్నారని శంకరయ్య ఆరోపించారు ప్రస్తుతం అట్టి తోవ్వను అప్పటి తహసీల్దార్ నిర్ణయించిన హద్దుల ప్రకారం కాకుండా 10రోజుల క్రితం తాను లేని సమయం చూసి అర్ధరాత్రి వేళ గొల్లపెల్లి గ్రామానికి చెందిన పిట్ల సుదర్శన్ ఆటోమొబైల్ నర్సయ్యలు కబ్జాలో ఉన్న 14ఎకరాల ప్రభుత్వ భూమి అమ్ముకోవడం కోసం ప్రైవేటు సర్వేయర్‌తో కొత్తగా తోవ్వ తీయించారని ఈ విషయంపై వారిని అడిగితే ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో అని బెదిరించారని ఆయన చెప్పారు.దీంతో తాను ఎనిమిది గుంటల భూమి నష్టపోవలసి వస్తుందని అంతేకాకుండా పాత హద్దుల ప్రకారం గా రెవిన్యూనక్ష ప్రకారంగా నాసొంత వ్యవసాయ భూమి గట్టు కని నుండి తోవ్వ తీయాలని 25-05-2026 రోజున తహసిల్దార్ గారికి ఫిర్యాదు చేయగా తహసిల్దార్ ఆర్ఐని,జి పి ఓ ను మోక వద్దకు పంపారని వారు పరిశీలించి నీభూమి నువ్వు సాగు చేసుకోమ్మని నీభూమిలో ఎలాంటి తోవ్వలేదని చెప్పి వెళ్ళినారని ఆయన చెప్పారు.జక్కుల చెరువులో నుండి నీరు వెళ్లే కాలువను కూడా తన భూమిలో నుండి కొత్తగా తీశారని చెరువులోని నీరు ఏ విధంగా గతంలో పోయిందో నక్ష ప్రకారంగా కాలువ తీయాలని ఆయన ప్రార్థించారు.తన తాత తండ్రి వారసత్వం ద్వారా 20 సంవత్సరాలుగా కబ్జా కాస్తులో ఉండి రెవెన్యూ రికార్డుల ప్రకారం రైతు పాసుపుస్తకం కలిగి ఉండి 02-32 ఎకరాల వ్యవసాయ భూమిలో రెండు చోట్ల బోరుబావులు తవ్వించి వచ్చే కొద్దిపాటి నీటితో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నా మని,రెండు బోరుబావుల నీరు సరిపోకపోవడంతో మరో బోరు గత శుక్రవారం వేసే ప్రయత్నం చేయగా సుదర్శన్ నర్సయ్యలు పోలీసుల పేరుతో రెవెన్యూ అధికారుల పేర్లతో బోర్ యజమానిని రెవిన్యూ పోలీసుల మని బెదిరింపులకు గురి చేసి బోరు బావి తవ్వకుండా చేసిన అతనిపై ఛట్ట రీత్యా చర్యలు తీసుకోవాలనీ ఆయన ఎస్ ఐ కి పిర్యాదు చేశారు.న్యాయం కోసం ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎస్ పికి పిర్యాదు చేయనున్నట్లు ఆయన చెప్పారు.

# "సర్" పై గులాబీ శ్రేణులు దృష్టిపెట్టాలి

**-"సర్"హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ చిరుమిళ్ళ రాకేష్**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 15 :** ఓటరు జాబితా సవరణ (సర్)ప్రక్రియలో ప్రతి ఓటు ఎంతో కీలకమని, అర్హులైన ఓటర్లు తమ పేరు ఓటరు జాబితాలో నమోదైందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి చిరుమిళ్ళ రాకేష్ కోరారు. బుధవారం ఆయన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అధ్యక్షతన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటివరకు అర్హులైన ప్రతి ఓటరికి సంబంధిత దరఖాస్తు ఫారాలు అందాయా? లేదా? అనే విషయాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పరిశీలించాలని ఆయన సూచించారు. ఫారాలు అందని వారికి వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు వంటి అంశాల్లో ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునే బాధ్యతను గుర్తించి, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటరు



జాబితాలో తమ పేరు, కుటుంబ సభ్యుల పేర్లు నమోదయ్యాయో లేదో ధృవీకరించుకోవాలని, నమోదు కాని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, ప్రతి అర్హుడూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు తక్కలపల్లి రాజేశ్వర్ రావు, పింగిలి రమేష్, గండె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భైంసా గ్రీవెన్స్ డేలో ప్రజల ఫిర్యాదులు విన్న ఎస్పీ




**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 15 :** నిర్మల్ జిల్లా ఎస్పీ.జానకి షర్మిల, ఈరోజు భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 15 మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు.సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని కుటుంబ సమస్యలపై షీటీం సిబ్బంది ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు.కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా,భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు. పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి,ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్‌లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

## టిఆర్ఎస్ జిల్లా ఇన్చార్జిగా మజీద్ నియామకం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 15 :** రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ రక్షణ సేన జిల్లా ఇన్చార్జిగా ఎండి మజీద్ ను నియమిస్తూ తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కవితక్క ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు మజీద్ కవితక్కకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ తనకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి బాధ్యతలను తన భుజస్కందాలపై వేసుకొని టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సహకారంతో జిల్లా వ్యాప్తంగా పార్టీని అభివృద్ధి పరుస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించిన మజీద్ కు టీఆర్ఎస్ పార్టీ నాయకులు కదిరె భాస్కర్‌గౌడ్ వరద సతీష్ యువ నాయకులు జావీద్ అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 15 :** జగిత్యాల పట్టణానికి చెందిన ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమురవెల్లి కిషన్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా, వారి పార్థివ దేహానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ నివాళు లర్పించారు.అనంతరం కిషన్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్ బోయినపల్లి ప్రశాంత్ రావు, ట్రస్మా సభ్యులు తదితరులున్నారు.

# ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

**-వ్యవసాయ విస్తరణాధికారి ప్రొద్దుటూరి సతీష్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 15 :** వర్షాభావం నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలపై దృష్టి పెట్టాలని వ్యవసాయ విస్తరణ అధికారి ప్రొద్దుటూరు సతీష్ రెడ్డి కోరారు. స్థానిక మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పత్తి అనిత అధ్యక్షతన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్సపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. ఎల్నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో వరి వంటి అధిక సాగునీరు అవసరమయ్యే పంటలకు బదులుగా పెసర, మినుము, కంది, కూరగాయలు వంటి ఆరుతడి మరియు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం రైతులకు ప్రయోజన కరమని తెలిపారు. రైతులు వాతావరణ సూచనలను నిరంతరం గమనిస్తూ, వ్యవసాయ శాఖ అందిస్తున్న శాస్త్రీయ సలహాల మేరకు పంటల యాజమాన్యాన్ని చేపట్టాలని సూచించారు. రైతులు సందేహాల నివృత్తి కోసం ప్రతి మంగళవారం రైతు వేదికల్లో నిర్వహించే "రైతు నేస్తం" కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ నిపుణుల సలహాలు తీసుకోవాలని కోరారు. సర్పంచ్ పత్తి అనిత మాట్లాడుతూ ఎల్నినో ప్రభావంతో వర్షపాతం తగ్గిన ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ సాగు చేపట్టాలని కోరారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని, గ్రామంలోని రైతులందరూ శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నేత పత్తి కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మంజుల, ఉప సర్పంచ్ ఆవుల సంపత్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, కారోబార్ లింగయ్య, వార్డు సభ్యులు రైతులు పాల్గొన్నారు.

# సింగరేణిని కాపాడింది బీజేపీయే : చందుపట్ల సునీల్‌రెడ్డి

**-భట్టి వాస్తవాలు గుర్తు చేసుకుని మాట్లాడాలని సూచన**



**చురకలు ప్రతినిధి,మంథని, జూలై 15 :** సింగరేణి భవిష్యత్తు, కార్మికుల సంక్షేమం, మంథని అభివృద్ధే లక్ష్యంగా బీజేపీ చేపట్టిన "సింగరేణి భరోసా యాత్ర"ప్రజల్లో కొత్త ఆశలు నింపిందని మంథని బీజేపీ రాష్ట్రనాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. మంగళవారం రామ్‌రెడ్డి కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ సహా పలువురు నేతలు ఈయాత్రలో పాల్గొని కార్మికులు, ప్రజలకు భరోసా ఇచ్చారని తెలిపారు. మంథనికి బొగ్గు, గోదావరి జలాలు, ఇసుక వంటి వనరులు ఉన్నా పరిశ్రమలు,ఉపాధిలేక వెనుకబడిందన్నారు. కాళేశ్వరం, సింగరేణి వంటి కీలక ప్రాజెక్టులు ఇక్కడే ఉన్నా స్థానిక యువతకు ఉద్యోగాలు దక్కలేదని విమర్శించారు. మంథని నుంచి మంత్రులు, స్పీకర్లు, ప్రధాని స్థాయికి ఎదిగిన నేతలు ఉన్నా అభివృద్ధి జరగకపోవడం దురదృష్టకరమన్నారు. ఒకప్పుడు 1.40 లక్షల మంది పనిచేసిన సింగరేణిలో ఇప్పుడు 35 వేల మంది మాత్రమే ఉన్నారని చెప్పారు. దీనికి కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలే కారణమన్నారు. 51 శాతం వాటా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని బలోపేతం చేయకుండా ఆదాయ వనరుగా మాత్రమే చూసిందని, జెన్‌కో బకాయిలు చెల్లించకపోవడంతో కార్మికుల జీతాలు, బోనస్‌లపై ప్రభావం పడిందని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2013 తర్వాత జరిగిన పరిణామాలు గుర్తు చేసుకోవాలన్నారు. బొగ్గు కుంభకోణం తర్వాత సుప్రీంకోర్టు వేలం తప్పనిసరి చేసినా, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రం తాడిచెర్ల బ్లాక్-2ను ప్రైవేట్ టెండర్లు లేకుండా నేరుగా సింగరేణికి కేటాయించిందని తెలిపారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కేటాయింపుతో మంథనిలో మైనింగ్, అనుబంధ పరిశ్రమలు, స్కిల్ సెంటర్లు వచ్చి రామగుండం, మంచిర్యాల తరహా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఏఎమ్మార్ సంస్థ స్థానికుల భూములు తీసుకుని ఉద్యోగాలు ఇవ్వడం లేదని, వెంటనే స్పందించకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. సింగరేణిని కాపాడటం, కార్మికుల ప్రయోజనాలు, యువతకు ఉద్యోగాలు కల్పించడం బీజేపీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొండపాక సత్యప్రకాష్, బోగోజు శ్రీనివాస్, సిలివేరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిపి నిధుల నుండి కరెంట్ బిల్లులకు

# మళ్లింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

**-డీపీఓకు జగిత్యాల నియోజకవర్గ సర్పంచుల వినతి**



చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 15: గ్రామపంచాయతీ నిధుల నుండి 15 శాతం మొత్తాన్ని కరెంట్ బిల్లుల చెల్లింపునకు మళ్లించే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవడంతో పాటు, కరెంట్ బిల్లుల చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని జగిత్యాల నియోజకవర్గ సర్పంచులు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్ ను కలిసి సర్పంచులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ,డ్రైనేజీల శుభ్రపరిచే పనులు, తాగునీటి సరఫరా,వీధి దీపాల నిర్వహణ,దోమల నివారణ చర్యలు, చెత్త సేకరణ వంటి అత్యవసర కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహించాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. అయితే గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులు విడుదల కాకపోవడంతో పాటు, గతంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. దీంతో గ్రామపంచాయతీలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామపంచాయతీ నిధుల లోని 15 శాతం మొత్తాన్ని కరెంట్ బిల్లుల చెల్లింపుకు మళ్లించడం వల్ల గ్రామాభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని సర్పంచులు ఆందోళన వ్యక్తం చేశారు. కరెంట్ బిల్లుల కోసం ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి, గ్రామపంచాయతీ నిధులను గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం,తాగునీటి సరఫరా, వీధిదీపాల నిర్వహణ తదితర అత్యవసర అవసరాలకే వినియోగించు కునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డీపీఓ మదన్ మోహన్ సర్పంచుల వినతిని స్వీకరించి,సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రాజేందర్, సతీష్, గంగన్న, మహేష్, లక్ష్మి-రవి,రవి,కవిత-స్వామి రెడ్డి,ఆకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టిపిసి ఈఎస్ఐలో మందుల కొరత తీర్చాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 15 :** ఎన్ టి పి సి లోని ఈఎస్ఐ ఆసుపత్రిలో మందుల కొరత తీర్చాలని జాయింట్ డైరెక్టరే (ఈఎస్ఐ) వరంగల్ వినతి పత్రం ఎన్టిపిసి జేఏసీ నాయకులు అందజేశారు. ఈఎస్ఐ ఎన్టీపిసి డిస్పెన్సరీలో అసౌకర్యాల ఉన్నాయని పేర్కొన్నారు. ఇక్కడ డాక్టర్ కూడా సమయానికి రాకుండా వారానికి రెండు రోజులు వస్తూ ఐపి రోగులను పరీక్షలు జరుపుతున్నాడని ఆయన సమయానికి రాక ఇబ్బంది పెడుతూవాళ్లకు ఏ మెడిసిన్స్ ఇస్తున్నారు ఎలా ఇస్తున్నారు తెలియని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. ఇక్కడ ఒక రెగ్యులర్ డాక్టర్ని నియమిందాలి అని పేర్కొన్నారు. ఐదుగురు (5) స్టాఫ్ తోని,డి ప్యూటేషన్ తో కొంత మందిని పెట్టి ఇంత పెద్ద డిస్పన్సరీ అని నడుపుతా ఉన్నారు అని పేర్కొన్నారు. మరియు ఔట్సోర్సింగ్ వాళ్ళతోనే నడుపుతు సరైన వైద్యం అందలేదని తెలిపారు. అక్కడి స్టాఫ్ కు పని లేదు,అక్కడి నుండి ఆస్టాఫ్‌ను ఇక్కడికి ట్రాన్సఫర్ చేసినట్లయితే ఇక్కడి డిస్పెన్సరిని చాలాబాగా రన్ చేయొచ్చు ఎన్ టి పి సి డిస్పన్సర్ కి 40,000 వేల పై చిలుకు ఐపిఎల్‌లు మరియు దాదాపుగా వారి కుటుంబసభ్యులు కలిపితే దాదాపు 2,00,000లక్షల సభ్యులు కలిగిన అతి పెద్ద డిస్పన్సరీ ఇది. ఇక్కడి డిస్పెన్సరీలో తగిన స్టాఫ్ ని సమాకూర్చాలి మరియు దీర్ఘకాలిక రోగులకు వారి మెడిసిన్ అయిపోయే లోపు మెడిసిన్ ఇవ్వాలని పేర్కొన్నారు. వెంటనే ఎన్టి పిసిఈఎస్ఐ ఆస్పత్రిలో తగిన సౌకర్యాలు కల్పించాలని జేఏసీ నాయకులు కోరారు.

# పుష్కరాల నిర్వహణ సర్వే



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ఎర్దండి గ్రామంలోని గోదవరి నది పుర్కరాల నిర్వహకోసం బుధవారం ఇరిగేషన్ అదికారులు సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా పుష్కరలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం షవర్లు,ఘాట్లు తదితర ఎర్పాట్ల కోసం అంచనలు చేశారు. ఈకార్యక్రమంలో డిఈ మురళి కృష్ణ, సర్పంచ్ కల్లెడ గంగాధర్,ఉపసర్పంచ్ రాజరెడ్డి,పంచాయతీ కార్యదర్శి నిరోష,ఎఈఈలు చేతన్, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువ నిర్మాణానికి ప్రతిపాదన



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని కోజన్ కొత్తూరు- ఇబ్రహింపట్నం రహదారి లో ఉన్న ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న మురికి కాలువ ను ఇబ్రహింపట్నం ఎంపిడివో సిహెచ్ గణేష్ బుధవారం పరిశీలించారు. కోంత ఇబ్బందికరంగ ఉన్న కాలువ శిథిలావస్థలోకి చేరినందున వెంటనే నూతన మురికి కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసుకొని పనులను పనులు చేసెందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, పంచాయతి కార్యదర్శి రామకృష్ణ,ప్రధానోపాధ్యాయులు కృష్ణ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ, ఆసుపత్రి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## -జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 15 :** ప్రభుత్వ మెడికల్ కాలేజీ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పనులు త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రిన్సిపాల్ సునీల్, సూపరిండెంట్ కృష్ణమూర్తి, హెచ్ఓడీ మెడిసిన్ సుభాష్, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ట్రాన్స్‌ఫర్ అవుతుండగా



ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌గా సుభాష్ నియమితులు కానున్న నేపథ్యంలో విద్యార్థులకు, ప్రజలకు సౌకర్యాల విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. నూతన బ్యాచ్ రానున్న నేపథ్యంలో మెడికల్ కాలేజీ వసతి గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్, అధికారులతో మాట్లాడారు. ఆగస్టు చివరి వరకు హాస్టల్ పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. మెడికల్ కాలేజీలో ఆడిటోరియం ఏర్పాటు, అదనపు ఎగ్జామినేషన్ హాల్, విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం నూతన బస్సుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆసుపత్రి భవనం, మెడికల్ కాలేజీ వసతులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన నిధుల మంజూరు ప్రతిపాదనలు సిద్ధం చేసి ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. జగిత్యాల పాత బస్టాండ్ ప్రధాన ఆసుపత్రిలో జనరల్ మెడిసిన్ విభాగం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా 17 మంది వైద్యుల్లో 4 మంది వైద్యులతో ఒక యూనిట్‌ను పాత బస్టాండ్ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలని, అందుబాటులో ఉన్న పడకల్లో 20 పడకలను మెడిసిన్ విభాగానికి కేటాయించి వైద్యులకు డ్యూటీలు వేయాలని హెచ్ఓడీ మెడిసిన్ సుభాష్‌ను ఆదేశించారు. ఎమర్జెన్సీ విభాగాన్ని కొత్త బస్టాండ్ బస్ డిపో వద్ద ఉన్న నూతన ఆసుపత్రిలో నిత్యం అందుబాటులో ఉంచాలని సూచించారు.

# ఎన్ హెచ్-63 భూసేకరణ బాధిత రైతులకు ఆర్బిట్రేషన్ విచారణ

## -హాజరైన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 15 :** జాతీయ రహదారి ఎన్ హెచ్-63 విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు సంబంధించిన ఆర్బిట్రేషన్ విచారణను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. బుగ్గారం, చల్ గల్ గ్రామాలకు చెందిన భూసేకరణ బాధితుల పరిహారానికి సంబంధించిన మొత్తం 238 మంది



అవార్డుదారుల కేసులపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా భూమి యజమానులు, వారి తరఫున న్యాయవాదులు తమ వాదనలు వినిపించగా, సంబంధిత అధికారులు అవసరమైన వివరాలను జిల్లా కలెక్టర్కు సమర్పించారు. అలాగే, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎనెహెచ్-63 ప్రాజెక్టు డైరెక్టర్ (మంచిర్యాల) తరఫు న్యాయవాది కూడా విచారణకు హాజరై సంబంధిత అంశాలపై వివరణ ఇచ్చారు. బాధిత రైతుల అభ్యర్థనలు, రికార్డులు, చట్టపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించి నిబంధనల మేరకు తగిన నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కలెక్టరేట్ జీ-సెక్షన్ సూపరింటెండెంట్ ఉదయ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, న్యాయవాదులు, భూసేకరణ బాధిత రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో
# కూచిపూడి నృత్య ప్రదర్శన



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 15 :** ఎల్లారెడ్డిపేట మండలం లోని గొల్లపల్లి జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో యువతకు భారతీయ సంస్కృతిని పరిచయం చేసేందుకు స్పిక్ మేకే సంస్థ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ప్రముఖ కూచిపూడి నృత్యకారిణి, కొరియోగ్రాఫర్‌తో పాటు గురువు రాజ శ్రీహోల్ల పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు అద్భుతమైన కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చారు. నృత్యం ద్వారా పౌరాణిక కథలు, భారతీయ కళల విశిష్టతను నృత్య కళాకారిణి విద్యార్థులకు వివరించారు. 5ఏళ్ల వయసు నుండి కూచిపూడి నేర్చుకుని దేశ విదేశాలలో పేరు, ప్రఖ్యాతులు పొందిన కళాకారిణి ప్రస్తుతం బెంగుళూరులో లాస్య లహరి స్కూల్ ద్వారా కూచిపూడిని ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు కూచిపూడి నృత్యాన్ని ఎంతో ఆసక్తిగా తిలకించారు. శాస్త్రీయ నృత్యం పై విద్యార్థులలో అవగాహన, ఆసక్తిని పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. నృత్య ప్రదర్శన అనంతరం రాజశ్రీ హోల్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి ధన్యవాదములు తెలియజేశారు.

## పోలీస్ స్టేషన్లో డ్రగ్స్ పై
# అవగాహన పోస్టర్ ఆవిష్కరణ




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 15 :** రాజన్న సిరిసిల్ల జిల్ల ఎల్లారెడ్డిపేట మండలం పోలీస్ స్టేషన్లో బుధవారం న సే నో టు స్టాప్ డ్రగ్స్ అను పోస్టర్ను ప్రొటెక్షన్ ఆఫ్ లీగల్ అండ్ ఉమెన్ రైట్స్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ డిప్యూటీ చైర్మన్ మహమ్మద్ లాల, కమిటీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో సీఐ వెంకటేష్, ఎస్ ఐ రాహుల్ రెడ్డిలు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేష్ మాట్లాడుతూ యువత చెడు మార్గాలకు వెళ్లకుండా మంచి మార్గంలో వెళ్ళే విధంగా తమ వంతు కృషి చేయాలని లీగల్ టీం సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా లీగల్ ప్రెసిడెంట్ సురేందర్ ,జిల్లా డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, సెక్రటరీ బండి పరిశ రాములు, వైస్ ప్రెసిడెంట్ మనోజ్, ఆర్గనైజర్ సెక్రెటరీ అనిల్, డిప్యూటీ సెక్రెటరీ విశ్వేశ్వర్ లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు
# ఇబ్రహీంపట్నం విద్యార్థిని ఎంపిక



## - విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రనికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న విద్యార్థిని మంగలరపు మహతి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైంది. జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మంగలరపు మహతి 2 వేల మీటర్ల పరుగు పందెంలో రజత పతకం (సిల్వర్ మెడల్), 1వెయ్యి మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం(బ్రౌజ్ మెడల్) సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మహతిని అభినందించి మెడల్, ప్రశంసాపత్రాన్ని అందజేసి సత్కరించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కృషి, పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబర్చి ఇబ్రహీంపట్నం గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న, ఫీజికల్ డైరెక్టర్ రాజు పాల్గొన్నారు.

# రీ బర్త్ షార్ట్ ఫిలిం షూటింగ్ ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 15 :** రామగిరి మండలం సుందిళ్ల దేవాలయం వద్ద రిబర్త్ షూటింగ్ బుధవారం ప్రారంభమైంది. అవయవ దానం ప్రధాన ఇతివృత్తంగా "రీ బర్త్ "టెలీ ఫిలిం సుందిల్ల శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ప్రాంబోత్సవ కార్యక్రమం లో "రీ బర్త్ "ఫిలిం ఫైల్ ఆవిష్కరించిన సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు. అవయవ శరీర దాన ఆశయాన్ని ఫిలిం ద్వారా సమాజానికి అందిస్తున్న డైరెక్టర్ ప్రసాద్, హీరో వేముల అశోక్, హీరోయిన్ శ్రీలతకు ధన్యవాదాలు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ రోజు పెద్దపల్లి జిల్లాలోని, రామగిరి మండలం, సుందిల్ల గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో, గోదావరిఖని ప్రాంతం అమేజింగ్ స్టార్ వేముల అశోక్, హీరోయిన్ శ్రీలత నటిస్తూ, డైరెక్టర్ ప్రసాద్ పర్యవేక్షణ చేస్తున్న" రీ బర్త్" మరు జన్మ ఉన్నదో లేదో... అవయవ దానం ప్రధాన ఇతివృత్తంగా ఉన్న టెలీ ఫిలింను ఆలయ ప్రధాన పూజారి క్లాప్ కొట్టారు. "రీ బర్త్ "ఫిలిం కథ ఫైల్ ను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు సుందిళ్ళ గ్రామ సర్పంచ్ ముసుకుల నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ సదానందం సదాశయ ఫౌండేషన్ గత 18 సంవత్సరాలుగా నేత్ర అవయవ శరీర దానాలపై చేస్తున్న కృషిని మరియు ఈ అంశంపై సినిమా తీస్తున్న హీరో వేముల అశోక్ వారి బృందాన్ని కొనియాడుతూ అభినందనలు తెలిపినారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఈ సినిమాను నాలుగు భాషల్లో తీస్తున్నామని, వచ్చే నెలలో సినిమా రిలీజ్ చేయాలని చూస్తున్నామని తెలిపారు. ఈ ఫిలిం ప్రారంభ కార్యక్రమంలో నటీనటులు ,సదాశయ ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు నూక రమేష్, ప్రతినిధులు కొండా సమ్మయ్య, సుధాకర్ రావు గ్రామస్తులు పాల్గొన్నారు.